


## జీవిత వివరాలు

జననం:6-6-66 జన్మస్థలము పేరూరు, మండపల్లి తాలూకా చదువు ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరంకొనసాగుతున్నది. మూడవనేత్రాన్ని ప్రసాదించే నాన్న విసుగు. కోపంలో కూడా అభిమానాన్ని పంచే అమ్మ. పోట్లాడుకుందుకు 'రాజీ' అక్క. పెత్తనం చేసేందుకు 'శైల' చెల్లి వున్నారు.

—వీర్ల రమణ వాణి

...ర్తన. రాయి రప్పని తన్నేవాడు. చెట్టు పుట్టలని తిట్టేవాడు, తిట్టుకునేవాడు. అస్తం పడిన గొడ్డు గోదాని బాదేవాడు. కొన్ని రోజులకి వాడి ఆవేశానికి అలసట వచ్చింది.

అప్పుడాడి చూపులు చుక్కల్లోకి. ఆలోచనలు అనంతంలోకి. మనుషులకు కన్నెత్తడు. పన్నెత్తడు. అసలు తలే ఎత్తడు. ఊరుకి దూరమైపోయాడు. ఆడి నివాసం గొడ్లసావిడి. అవమానం అన్నం పంపితే తింటాడు, తినడు. అది ఆఖరికి ఆడి బతుకులో నిప్పు లోసింది. నీళ్ళోసింది.

అప్పిగాడి ఆలోచనల మార్గం మళ్ళింది, వాడి ఆనందాన్ని అందుకున్నై. వారం రోజులుగా ఆసామి మాసూలు. వయసా ఊరుకోదు. ఆసామీ ఊరుకోడు.

కారణం .... !

ఆడు తన ఆనందాన్ని ఆశించాడా !?

కళ్ళబడితే కథ కట్టాల్సిందే.

కాదంటే తనుండడు. తనున్నాడు అంటే ........ తన ఆనందం ఆవిరై పోయిందా ....?

అప్పిగాడి ఆలోచనలలో మెలిక. వెన్నులో చురుకు. అనుమానం అదిరిపడి లేచింది. ఆవేశం చేతికి అర్థం వచ్చింది. కాలువ అర్థమైంది. బురద అంటుకుంది.

ఊరు కత్తిపోట్లు తిన్న శవంలా వుంది. చీకటి కావిలించుకుని కన్నీరు కారుస్తుంది. ఇల్లు మళ్ళీ కాలబోయే బొగ్గులా వుంది.

ఆవేశం ఆగి ఊపిరి తీసుకుంది. నమ్మకం నిలబడింది. అంటుకున్న బురద కసుక్కుంటుంది.

తలుపు నవ్వడి. బయటపడ్డ వెలుగు. దానితో మనిషి పరుగు. అప్పిగాడ్ని పెనుభూతం ఆవరించింది. అది ఒక్క ఉదుటన గుమ్మంలో ఆగింది.

వాడి ఆనందం మంచంలో సిగ్గుమరచి పడుకొని వుంది. ఆ తీరు పెనుభూతానికి పెయ్యం పట్టించింది.

"సీతే...." గొంతు కోసిన కేక.

నిద్ర తుళ్ళిపడింది. సిగ్గు చీర సవరించుకుంది. భయం కళ్ళు నులుముకుంది. ఆశ్చర్యం మంచం దిగింది. ఆనవాలుకి అంతు చిక్కింది. అనుబంధం దగ్గరవబోయింది.

"ఎవడాడు? ఎంతకాలంనుంచి ఈ నాటకం" నమ్మకం నరాలు నూరింది.

అయోమయంగా ఆగింది.

"ఏమిటి నువ్వనేది?" అమాయకత్వం అడిగింది.

"ఎంత నంగనాచివే? దొంగ........"

బూతులే వచ్చిన భూతం.

విశ్వాసం విస్తుబోయింది.

అహంకారం కళ్ళు తెరచింది. నెత్తుటి కళ్ళలో నీడ చూసుకుంది. కోపం కసిని లేపింది. కసి పళ్ళ సందున పదును నూరుకుంది. ప్రతీకారం పగను తట్టింది. పగ కత్తిపీట అందుకుంది.

"అమ్మో!" అన్న ఆర్తనాదం సగానికి తెగింది.

అహంభావం ఆయుధాన్ని దూరంగా విసిరేసింది.

ఖాళీఅయిన ట్రంకుపెట్టె ఖంగుమంది.


మృగత్వం మోతవైపు చూసింది.

వాడి మెదడులో మెరుపు. గుండెల్లో పిడుగు. కళ్ళల్లో కుంభవృష్టి. అంతే: అప్పిగాడు కుప్పలా కూలిపోయాడు.

---

గవర్నమెంట్ హాస్పిటల్ ఆ ఉదయం చాలా కంగారుగా వుంది. స్టాఫ్ అంతా ఎవరి పనులు వారు శ్రద్ధగా నిర్వర్తిస్తున్నారు. ఆ ఆసుపత్రి వాతావరణమే పూర్తిగా మారిపోయింది.

దీనికంతటికీ కారణం— మంత్రిగారు ఆ ఉదయమే అపెండిసైటిస్కి ఆపరేషన్ చేయించుకోబోతూండడం. ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ బెడ్ మీద పడుకొని ఉన్నారు మంత్రిగారు.



ఆయనకి అనస్థిషియా లాంటిది ఇవ్వడం పూర్తయ్యాకే ఆ గదిలోకి తీసుకొచ్చారు. కానయితే ఆయనతోబాటే ఆ గదిలోకి దూసుకొచ్చిన ఆయన ఆప్తకోటిని అదిలించలేక మౌనంగా జరగవలసిన మిగతా పనులు చూస్తున్నారు చీఫ్ సర్జన్ రావ్.

రావ్‌గారి హస్తవాసి గురించి ఆ ఊళ్లో పొగడని వారు లేరు. ఆయనకి అసలు ఇంజెక్షన్ చేయడమే రాదనే ప్రతీతి కూడా వుంది — అది ఆయన వ్యాపారంలో సాటి పోటీదారులు సృష్టించింది. అయితే ఆయన ఇంజెక్షన్ చేయగా చూసిన వాళ్ళు కూడా ఎవ్వరూ లేరు మరి! ఎన్నో అడ్డదారులు పట్టి రావ్‌గారీనాడు ఈ రాజమార్గంలోవున్న మాట మాత్రం నిజంగా నిజం.

ఆ ఊళ్ళో తమ పార్టీ తాలూకుమీటింగ్ ఏదో వుంటే, అఫిషియల్ టూర్ మీద అక్కడ కొచ్చారు మంత్రిగారు. నిన్న రాత్రి పార్టీ మీటింగ్‌లో మంత్రిగారు గంభీరోపన్యాసం యిస్తూ, తమకి చాలా రోజులనించీ కడుపులో ఆ నొప్పి వస్తున్నా ఆ ఊరి ఆసుపత్రిమీద పగబూని అప్పుడే అధికారయుతంగా దానిని గుర్తించారు.

## స్వపరిచయం

**పేరు :** సాయికృష్ణ సోమంచి.

**ఊరు :** కాకినాడ.

**విద్యార్హతలు :** బి.కాం. డిగ్రీ సంపాదించి ఏడాది అవ్వొస్తోంది. ప్రస్తుతం - కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెన్సీ చదువుతున్నాను. (పూర్తవుతుందన్న నమ్మకం సున్న!)

**హాబీలు :** లేని హాబీలు లేవు (పత్రికలో స్థలం ఆదా!) ఇక పోతే వెలుగు చూస్తున్న మొదటి రచన ఇదే (పత్రికాముఖంగా అచ్చు వేయించుకోవడం అన్నమాట!) అందుకే— ఆంధ్రజ్యోతికి నా కృతజ్ఞతలు. ('హృదయపూర్వక' "కంగారెక్కువ.... సారీ!")

—సోమంచి సాయికృష్ణ

వెంటనే రాత్రికి రాత్రే ఆయనని ఆ ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. ఈ మధ్య క్రొత్తగా వస్తున్న రాజకీయపు ఆటుపోట్లకు కూడా తట్టుకొని ఠీవిగా నిలబడి ఆయన తమ పూర్వ వైభవాన్ని యింకా చాటుతూనే వున్నారు. ఆయన్నిమించిన రాజకీయ చతురుడూ, ధైర్యశాలీ, బలవంతుడూ (గూండాకి పర్యాయపదం.) ఆ మంత్రి వర్గంలోనే మరొకరు లేరని ప్రజల (భక్తుల) ప్రగాఢ విశ్వాసం. ఒక మంత్రికి ఉండాల్సిన అర్హతలన్నీ ఆయనకి పుడుతూనే అలవడ్డాయని ఆయనకి పిల్లనిచ్చిన మామగారికి పెద్ద నమ్మకం. మంత్రులు చేయవలసిన పనుల్లో ఏదైనా గెనిస్ బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో రికార్డయివుంటే అది బహుశా ఈయన పేరుమీదేఉండాలి. వారిచేతిలో రాజధానినుంచి రావినూతల పాడు వరకూ ఉన్న పెద్దమనుషులందరూ బానిసలే. వారు తలిస్తే చేయించలేని పనే లేదు.

మంత్రిగారు నిన్న ఆసుపత్రిలో చేరగానే చీఫ్ సర్జన్ రావ్‌ని చూసి కాస్త కలవరపడ్డారు - కారణం రావ్‌గారిని ఆయన అంతకు పూర్వం ఎప్పుడో చూసినట్టుగా ఆయనకి అనిపించడమే. డిగ్నిటీకి భంగమని రావ్‌గారిని ఆయన ఆ విషయం అడగలేదు. కానీ రాత్రంతా ఆయనకీ కారణంవల్ల నిద్రకూడా సరిగా పట్టలేదు. ఎక్కడో చూసినట్టుందా మొహం....

చీఫ్ సర్జన్ రావ్ చాలా తర్కించుకొని, తనకు తన హస్తవాసి మీదగల నమ్మకంతో మంత్రిగారి ఆపరేషన్ చాలా శ్రద్ధగా చేశాడు. నెమ్మదిగా మధ్యాహ్నం అయింది. మత్తునించి మంత్రిగారు ఈ లోకంలోకి వస్తున్నారు. కళ్ళు తెరచీ తెరవగానే ఆయన కళ్ళెదుట కనిపించింది డాక్టర్ రావ్. చుట్టు పక్కల వందిమాగధులకన్నా డాక్టర్ రావ్ మొహమే ఆయన్ని ఆకర్షించింది. ఎక్కడో చూసినట్టుంది ఆ మొహం.... మళ్ళీ సస్పెన్సు.. ఆయన్ని అది వేధించసాగింది.... మంత్రిగారు అంత సస్పెన్సు భరించడమా? వెధవది ఎలక్షన్లలోనే ఆయనకి సస్పెన్సు కలగదే. ఆఫ్ట్రాల్ ఒక డాక్టర్ విషయంలో ఆయనకింత బాధ? ఉండబట్టలేక పోయారు. కళ్ళతో సంజ్ఞచేసి రావ్‌గారిని తన ప్రక్కకు పిలిపించుకొని నీరసంగా అడిగారు. "నిన్నెక్కడో చూసినట్టుందోయ్.... ఎక్కడయ్యుంటుందీ?"

"అదేమిటి సార్ నేను గుర్తులేనా? తమరి దయవల్లేకదా ఈరోజు నేనీస్థితిలో వున్నది. గుంటూరులో వున్నప్పుడు రోజూ తమరి దర్శనం చేసుకునేవాడిని." నమ్రతగా పలికారు డాక్టర్ రావ్.

"అంటే! పదేళ్ళక్రితం.... జగ్గారావు కొడుకు మెడికో సుబ్బారావువి నువ్వేనా! బాగా మారిపోయావోయ్...." ఆయన గొంతు అనుమానంగా, నిస్పృహగా, అతి విచిత్రంగా ధ్వనించింది.

సాయంత్రంవరకూ బాగానే ఉన్న మంత్రిగారి కడుపులో మళ్ళీ పోట్లు రానారంభించాయి. రావ్‌గారు నానా ప్రయత్నాలూ చేశారు. లాభం లేదు-దీనికి అంతటికీ కారణం ఆయన హస్తవాసే. మంత్రిగారు తక్షణం ప్లేన్‌మీద జస్లోక్ ఆసుపత్రికి రవాణా చేయబడ్డారు. అందరూ ఆ మూడవవాడు- భగవంతుడిమీద భారం వేసేశారు. రావ్‌గారికి చాలా భయంగా ఉంది-ఎందుకు అనవసరంగా ఈ ఊబిలో చిక్కుకున్నానా అని- ఇది మంత్రిగారితో వ్యవహారమాయె!

ఆసుపత్రి బెడ్‌మీద బాధపడుతున్న మంత్రిగారి కళ్ళముందు రావ్‌గారు కత్తులు పుచ్చుకొని వికటాట్టహాసం చేస్తున్నారు. ఎంతపని చేశానురా భగవంతుడా అనుకున్నారాయన. రెండు 'ల'కారాలకి ఆశపడి ఎప్పుడో పదేళ్ళ క్రితం సుబ్బారావ్ ఎం. బి. బి. యస్.ని ఎం. ఎస్.చేయించి గవర్నమెంట్ జాబ్ ఇప్పించినందుకు, ఆ అంతిమ సమయంలో, తన డాక్టరు వచ్చాక, ఆయనలో పశ్చాత్తాపం పెల్లుబికింది. రావ్‌గారు ఎంతో నమ్రతగా ఎవరూ తెలుసుకోలేకుండా మాయమయ్యారు. స్పృహ కోల్పోయిన మంత్రిగారి కళ్లలో సుబ్బారావ్ కదలిపోలేదు. నేరమే శిక్ష అయిందన్న భావం ఆయనకి తొలగడానికి ఇంకెంతసేపో వ్యవధి లేదు. ●

మెడికల్, ఇంజినీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలకు సీట్లు

**ముందుగా రిజర్వు చేసుకోమని విజ్ఞప్తి**

ఏప్రిల్ 30 వరకు గడువు. ఆ తర్వాత స్వయంగా, వెంటనే ఒక కార్డు వ్రాయండి.

**రవి కళాశాల,**
బ్రాడీపేట, గుంటూరు—2.
C. V. N. ధన్, M. A.

SUVARNA

**నెలకు రు. 1,000/-లు సంపాదించండి**

ఎలక్ట్రిక్ గైడ్ 10/-, ఫొటోగ్రఫీ 10/-, ట్రాన్సిష్టర్ రేడియో గైడ్ 10/-, టైలరింగ్ & కటింగ్ 10/-, వైవాహిక జీవితం 100 చిత్రాలతో 10-/. మెడికల్ సెక్స్ గైడ్ 88 చిత్రాలతో 10/-, రేడియో గైడ్ 10/-, 300 కాటేజి ఇండస్ట్రీస్ గైడ్ 20/-, 350 ఎంబ్రాయిడరీ డిజైనులు 10/-, 1-80 పోస్టేజి ఒకొక్కదానికి అడ్వాన్సుగా పంపాలి.

GUPTA BOOK CENTRE (A J)
Tamoli Para, Aligarh.